# యేసు ప్రేమించుచున్నాడు

జూన్ 1, 2011

మాసపత్రిక

Enjoy your life today
because yesterday had
gone and tomorrow may
never come.
Alan Coren



రెవ. డా॥ ఎస్. పాల్సన్ రాజ్ గారు

ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి.
నేను మీకు విశ్రాంతి కలుగజేతును -మత్తయి 11:28

# యేసు ప్రేమించుచున్నాడు

## మాసపత్రిక


సంపుటి-11 జూన్ 1, 2011 సంచిక-132



చీఫ్ ఎడిటర్

**రెవ. డా॥ యస్. పాల్సన్ రాజ్**

ఎడిటర్

**రెవ. డా॥ జయప్రకాశ్ గోపు**

M.Pharm, Ph.D., M.A., (M.Phil.)
Professor in Pharmacology.

సర్క్యులేషన్

**రెవ. సి.హెచ్. డేవిడ్**

**బ్రదర్. రవిపాల్ .ఆర్**


**మాస పత్రిక చందా**
**రూ॥ 300/- సంవత్సరమునకు**


## గెత్సేమనే ప్రేయర్ టవర్

యేసు నిలయం, కరుణాపురము,
పెద్దపెండ్యాల, వరంగల్-506 151.
ఆంధ్రప్రదేశ్ (ఇండియా)
ఫోన్:08711-223115, 08711-200268,
9247009336, 9396856321
ఈ-మెయిల్: paulsonraj@yahoo.co.in
jprakash9000@yahoo.co.in
www.christhujyothi.org.


## విషయ సూచిక


1. క్రీస్తుజ్యోతి ప్రార్థన పండుగలు 1
2. Out Pouring of the Holy Spirit 3
3. వేద పఠనము 6
4. క్విజ్ 8
5. సాక్ష్యములు 9


### కరుణాపురము యొక్క ప్రార్థన సమయాలు

1. **ఉపవాస ప్రార్థనలు**
   ప్రతి శనివారము 4, 11, 18, 20
   ఉ॥ 9 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు
2. **ఆల్‌నైట్ ప్రార్థన 14**
   ప్రతినెల 2వ మంగళవారము
   సా॥ 7 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు
3. **యౌవ్వనస్థుల ప్రార్థనలు**
   ప్రతినెల 4వ ఆదివారము 26
   ఉ॥ 9 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు
4. **1, 2, 3, 4 జూన్ 2011లలో**
   సి.బి.యస్. నిర్వహించబడును.



- రెవ॥ డా॥ పాల్‌సన్‌రాజ్
- రెవ॥ డా॥ జయప్రకాశ్



# క్రీస్తుజ్యోతి ప్రార్థన పండుగలు

## (మే 3, 4, 5, 6, 7 2011)

క్రీస్తునందు ప్రియ పాఠకులారా, క్రీస్తు నామములో మీ అందరికి శుభములు తెలియజయుచున్నాము. ఆశ్చర్యకరుడైన దేవుడు. ఆశ్చర్య కార్యములను జరిగించు దేవుడై యున్నాడు గనుక ఈ ప్రార్థన పండుగలు ఘనముగా జరిగించియున్నాడు.

దేవుడు ప్రతి సంవత్సరము తన నూతన కార్యమును జరిగించును అని పరిశుద్ధ గ్రంథము సెలవిచ్చుచున్నట్లుగా ఈ సంవత్సరము ఎన్నో నూతన కార్యములను జరిగించినాడు. మేము ఫిబ్రవరి చివరి వారములో ఇశ్రాయేలు దేశము వెళ్లి వచ్చిన వెంటనే గెత్సేమనే ప్రార్థన మందిరము ప్రారంభోత్సవము కొరకు పనులను వేగిరపరచి, ముగించి, ప్రతిష్టించితిమి. ఇది అయిన వెంటనే ప్రార్థన పండుగలు, సమీపించుచున్నందున సమయం ఎక్కువ లేదు కాని, పనులు విస్తారముగా ఉన్నవి. ఏర్పాట్లన్నీ



చేయగలమా? అని అనుకొనినప్పటికిని దేవుని సహాయము వలన తప్పకుండా చేయగలమని విశ్వసించితిమి. ఈ ప్రార్థన పండుగలకు ఏర్పాట్ల విషయములో ముఖ్యమైనవి.

1. టెంట్ హౌజ్ సామానులు కొనుట
2. బాప్తీస్మము తొట్టి నిర్మాణము
3. బాత్రూమ్స్‌లలో స్నానాల తొట్లు మరియు
4. పురుషుల స్నానం కొరకు ఏర్పాట్లు
5. సౌండ్ సిస్టమ్
6. ఇతర చిల్లర పనులు

ఇవన్నీ చేయుటకు ఎంతో ఆర్థిక అవసరతలు ఉండెను. గెత్సేమనే ప్రార్థన మందిరము కట్టుట ద్వారా చాలా ఖర్చు అయినందు వలన ఈ పనులు చేయుటకు ప్రారంభించినాము. ఈ పనులన్ని చేయుటకు ఎంతో పనివారు కూడా అవసరమైయున్నది. అన్నిటిని సమకూర్చువాడు దేవుడే గనుక ఈ పన్నలన్నిటి కొరకు ధనమును, పనివారిని మరియు వస్తువులను సమకూర్చెను ఈ పనులన్ని కూడా దివారాత్ర ప్రయాసముతో త్వరగా దేవుని కృప వలన ముగించగల్గితిమి. టెంట్ హౌజ్ సామాను, డెకరేషన్ సామాను కొనుటకు హైద్రాబాద్ వెళ్లితిమి. ప్రార్థన పండుగలకు అవసరమైన అన్నిటిని కొనుగోలు చేసితిమి. ఇది ఎంతో భారమైన పని అయినప్పటికినీ భారము మోయగలిగిన దేవుడు మాతో ఉన్నాడు గనుక మోయగలిగితిమి. ఈ ప్రార్థన పండుగలకు ముందు ఎన్నో సమస్యలు వచ్చినప్పటికినీ, దేవుని కార్యము జరగాలి అనే దృఢ సంకల్పంతో ముందుకు సాగితిమి.

ప్రార్థన పండుగలకు కావలసిన ఏర్పాట్లన్నీ చేసి ప్రార్థన పండుగలు ఘనముగా జరగాలని ప్రార్థించుచుంటిమి. మన దేవుడు మన ప్రార్థనలను వినువాడైయున్నాడు గనుక మా ప్రార్థనల ఫలముగా మరియు ఎంతోమంది ప్రార్థనల ద్వారా దేవుడు అన్నిటిని సిద్ధపరిచాడు. మే 4 వ తారీఖు నుండియే వివిధ ప్రాంతముల నుండి ప్రజలు వచ్చుచుండిరి. మే 5వ తారీఖు నాడు ఉదయం 10 గం॥లకు ప్రార్థన పండుగల ప్రారంభోత్సవ ప్రార్థనతో ఈ పండుగలను ఆరంభించాము. దేవున్ని స్తుతించి ఆరాధించుటలో

“ఈ లోక జ్ఞానము దేవుని దృష్టికి వెఱ్ఱితనమే”. I కొరి 3:19.

ప్రజలందరు నిమగ్నమైనారు. దేవుని వాక్యము



అబ్రహాము ఏ విధముగా లోతును రాజులచేతిలో నుండి రక్షించెనో, మనము కూడా బలహీనులమైన మనలను బలపరచుదేవుడు మన పక్షమున ఉన్నాడని మన తోటి వారిని రక్షించాలి. అంతే కాదు షాలోము రాజు బహుమానమును, ధనమును ఏ విధముగా అబ్రాహాము నిరాకరించెనో మనము కూడా ఈ లోకమనుష్యుల ఆశీర్వాదమును నిరాకరించి, దేవుని ఆశీర్వాదము కొరకు కనిపెట్టుకొనవలెను. ఈ పండుగలో ప్రతిరోజు ఉదయ కాలమే దేవున్ని ఆరాధించి, ప్రజలందరు సిద్ధపడి, ప్రార్థనకు కూర్చుండిరి. వచ్చిన బిడ్డలందరికి ఉదయకాలము అల్పాహారము మరియు సాయంకాలము భోజనము ఇచ్చుచుంటిమి. ఉదయము మొదలుకొని సాయం కాలము వరకు ప్రజలు దేవుని సన్నిధిలో నుండి కదలక, దేవునిని ఆరాధించుచూ, చక్కగా భక్తి శ్రద్ధలతో దేవుని వాక్యమును వినుచుండిరి. ప్రతిరోజు సాయంత్రము గం॥ 4ల నుండి 6-30 ని॥ల వరకు ప్రజలందరు పశ్చాత్తాపపడుచూ కన్నీరు కార్చుచూ, దేవునికి మొఱపెట్టుచుండిరి. భోజనానంతరము దేవున్ని మరల ఆరాధించి, ఆయన వాక్యమును విని ప్రార్థన చేసికొనిరి. ఈ 5 రోజులు దివారాత్రము దేవుని సన్నిధిని విడువక ప్రజలు, ప్రార్థనలో గడిపిరి. ఈ పండుగలకు అమెరికా నుండి చికాగో ప్రాంతము నుండి పాస్టర్ ఎఫ్రేమ్ గారు, మరియు కమాండర్ ఐవన్ గారు, ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. వీరు దేవుని వాక్యమును అందించిరి. ఈ పండుగల విషయమై వారెంతో ఆశ్చర్యపడి, దేవుని కార్యమును తెలుసుకొని సంతసించిరి. హన్నా కన్నీటి ప్రార్థన మరియు సమూయేలును దేవుని సన్నిధిలో సమర్పించుట. అబ్రాహాము సొదొమాను గూర్చి దేవుని సన్నిధిలో గోజాడుటను గూర్చి (పాలయ్య) దేవుని వాక్యమును ప్రజలు వినిరి.

ఈ పండుగ చివరి దినమైన మే 7వ తారీఖు (ఇది మందిర ప్రతిష్ఠిత దినము మరియు 7వ వార్షికోత్సవము) లక్షల సంఖ్యలో ప్రజలు తండోపతండాలుగా వచ్చిరి. ఉదయం గం॥ 11 లకు జెండా ఆవిష్కరణ ముగించిన వెంటనే దప్పిగొన్నవారలారా, నా యొద్దకు రండి అని యేసు చెప్పిన మాటను గూర్చి వాక్యము ప్రకటింపబడెను. ఈ ప్రార్థన పండుగలకు వచ్చిన ప్రజలంతా వాక్యము వినిన తరువాత, కన్నీరు కార్చుచూ, ప్రార్థన చేసికొనిరి. వారు ప్రార్థన చేసికొనుచుండగా దేవుడు తన బలమైన ఆత్మను వారి మీద క్రుమ్మరించెను. సంతోషమును, సమాధానమును, స్వస్థతను మరియు విడుదలను అనుగ్రహించెను. ఎంతో మంది బిడ్డలు సాక్ష్యాలు చెప్పిరి. ఈ పండుగలకు దేవుడు చక్కటి



వాతావరణమును, ప్రతి నీటి అవసరతను తీర్చెను, భోజనమును సమృద్ధిగా అనుగ్రహించెను. ఏలోటు పాటులు లేకుండా, దేవుడు ఘనముగా జరిగించెను. ప్రజలందరు దేవుని ఆశీర్వాదములతో ఇంటికి తిరిగి వెళ్లిరి. దేవుడు మిమ్మును దీవించును గాక ఆమేన్.

# OUTPOURING OF THE HOLY SPIRIT



Praise the lord,

Greetings in the name of our redeemer Lord Jesus Christ who was raised from dead and seated at the right hand of our Father and is interceding for us. Hope you all are meditating the word of God and praying in the spirit and are doing well all things. May God give all His blessings not withholding any . we also with our prayer team continually pray for your spiritual growth and will resist and overcome the devil. May the good Lord give you strength and boldness to do this work.

Jesus speaking to His disciples said it is good that I go to the Father, because when I go to the Father, Heavenly Father would send the spirit of truth and He will abide with you forever. Man without God is nothing but in Him he is everything. Man due to his sin in the Garden of Eden lost the wonderful and Holy fellowship with God,but our God is merciful and gracious so He sent His son Jesus Christ to save us. Jesus who is lifted up into heaven from earth sentforth His spirit to us. The Holyspirit of God abides with us and leads us into all righteousness, Holiness and truth.God promised through the prophet Joel.

"And it shall come to pass afterward that I will pour out my spirit on all flesh, your sons and your daughters shall prophesy,your old men shall dream dreams,your young men shall see visions, and also on my men servants and on my maid servants I will pour out my spirit in those days" (Joel 2:28,29 )

These are the end days and evil days where man is unable to live a pleasing life to God. God called to be holy, so unless the spirit of God dwells in us and empowers us, our life will not be pleasing to Him. God says not by power or might but by the spirit of the lord we will be living a life acceptable to God. God in these end days is out pouring His Holy spirit on all people and nations. In the Old Testament the spirit of God came upon the Holy men

and prophets for the Lords work to be done. But after Jesus ascending to the Father He is outpouring His spirit. Before the ascension Jesus said to the apostles to stay in Jerusalem and wait for the promise of the Father i.e. the outpouring of Holy spirit, Apostles returned to the upper room from the Mount of Olives. From this juncture the attitude of the apostles has completely changed. Earlier they were all scattered, fearful and has misconceptions. Now they all gathered together and stayed in Jerusalem and waited for the promise i.e. baptism in the Holyspirit. They continued fervently in prayer. For the anointing of the Holyspirit we should obey the words of Jesus i.e. wait in prayer. Some people donot pray or wait in the presence of God for the anointing of the Holyspirit and seek the filling of the Holyspirit, almost ten days the apostles and others are of one accord in prayer and supplication. They did not go to Galilee, nor dispersed to different houses in Jerusalem but were in harmony at one place. God the Father has promised through the prophets from ancient days that He would Pour out His spirit. This outpouring was long awaited but by coming of Jesus Christ, has paved the way for the Holyspirit to anoint us abundantly. Jesus Christ was full of the spirit and power was going through Him to do wonders, miracles & healings. He was mighty in word & deed.

The apostles & others were fervent in Prayer with one accord in upper room. When the day of Pentecost had fully come a rushing mighty wind entered the room and Holyspirit fell upon the people who were in the upper room , they spoke in tongues as the spirit gave them utterance.

"When the Day of pentecost had fully come they were all with one accord in one place.And suddenly there came a sound from heaven,as of a rushing wind,and it filled the whole house where they were sitting.Then there appeared to them divided tongues,as of fire,and one sat upon each of them.And they were all filled with the Holy spirit and began to speak with other tongues,as the spirit gave them utterance." (Acts 2:1-4)

We all may be pondering why we need the outpouring of the Holyspirit. when we closely examine the lives of the disciples we can plainly say they all were ordinary people. Fisherman, tax collector, zealot and they have close fellowship with Jesus. After being

filled by the Holyspirit they all received power, courage, and spoke in tongues. When all the Jews gathered around, Peter stood amidst of them and testified about Christ. The same Peter who denied Christ now stands for Christ and boldly testifies about Him. It was only a fifty days earlier He denied. Now because of the Holyspirit He was strengthened and transformed and speaks for Christ, not only Peter but all the disciples were performing miracles & wonders and preached the gospel of Jesus Christ.

Now a days our heavenly Father is outpouring his Holyspirit on the nations and word of Jesus Christ is being preached.

Jerusalem is God's chosen place and the temple of God is built in this place, God begins His salvation work from this Place and even God knows that without His spirit they can do nothing. Man due to sin was in bondage for many years, could not overcome by his own power & strength. By the shedding of blood man received complete remission of sin and our heavenly Father Poured out His spirit abundantly on all mankind, to receive this power, strength, glory & Holiness. All the disciples and others after receiving the Holyspirit on the day of Pentecost began to have oneness, sold their properties and shared together, gathered in every house in prayers, followed the doctrines of God and broke the bread of Christ. Peter after healing the lame person at the temple said, He is not made well by my power but by the power of God.

God is not partial in giving the Holyspirit to the Jews, but He is impartial and generous in outpouring His Holyspirit on all the people in the house of Cornelius. Who ever, throughout the world walk in His fear and believes in the son of God i.e. Jesus Christ He is willing to outpour the spirit. The Holyspirit does not overpower us but empowers to take up His cross and fulfill His will.

My dear brothers and sisters are you willing to receive the Holyspirit in your life? Come to Him wait in the presence with one accord, Surrender your life to Him and believe on the lord Jesus Christ, you shall receive the gift of Holyspirit. Your life will be transformed after receiving the Holy spirit and you shall march towards righteousness and will do mighty things for God. I pray for all of you to receive the Holyspirit which is in us. Praise God. Amen.

- రెవ. కె. సమూయేలు

# వేద పఠణము

పుస్తకము : న్యాయాధిపతులు

వ్రాయబడిన కాలము : 1043 నుంచి 1004 బి.సి. మధ్యలో

అధ్యాయములు : 21, వచనాలు 618.

(అధ్యాయంల మొత్తము 232, వచనాల మొత్తము 727)

గ్రంథకర్త : సమూయేలు

గ్రంథ నామము : న్యాయాధిపతుల గ్రంథమును, హెబ్రీ బాషలో షాఫెటీమ్ (Shophetim) అని చెప్పబడుతుంది. షోఫెటిమ్ అనగా న్యాయాధిపతులు, ఏలువారు, విమోచకులు, రక్షకులు, అని అర్థము.

క్రితామ్ (Kritai) అను గ్రీకు పదంనకు = న్యాయాధిపతులు అని అర్థము. అందును బట్టియే ఈ గ్రంథంనకు న్యాయాధిపతులు అనే పేరు వచ్చినది.

**ముఖ్య వచనము :** “ఆదినములలో ఇశ్రాయేలీయులకు రాజులేడు, ప్రతి వాడను తనతన యిష్టాను సారముగా ప్రవర్తించుచు వచ్చెను. న్యాయాధి 21:25.

**గ్రంథ విషయము :** యెహోషువా నంతరము న్యాయాధిపతులధికారము ఆరంభమైనది. వీరు దాదాపు 350 సం॥రాల వరకు ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతులుగా ఉంటూ తమ పాలనను నిర్వహించుచూ వచ్చిరి.

న్యాయాధిపతియైన ఇశ్రాయేలు మొదటివాడుగా మొత్తము (13) పదముగ్గురు న్యాయాధిపతులను మనము చూడగలము.

1) పతనము : 1 అధ్యాయం నుంచి 3వ అధ్యాయం

2) విడుదల : 4వ అధ్యాయం నుంచి 12వ అధ్యాయం

3) క్రమశిక్షణ లేకపోవుట 13వ అధ్యా. 21 వరకు.

**1. పతనము : (1 అధ్యా నుంచి 3వ అధ్యా వరకు)** మొదటి అధ్యాయము యెహోషువ మరణముతో ఇశ్రాయేలీయుల నిది ఏలా ప్రారంభించబడుచున్నదో చెప్పబడుతుంది అయితే ఈ అధ్యాయం నందు ఇశ్రాయేలీయులు చేసిన కొన్ని యుద్ధములు వారు ఆక్రమించిన కొన్ని స్థలములు మరియు కొందరిని ఆ ప్రాంతం నుంచి బయటకు పంపలేనటువంటి కొందరు మనుష్యులను చూడగలము వాటిలో కొన్ని ఆలోచింతము.

## ఎ. ఇశ్రాయేలీయులు విఫలత

ఈ గ్రంథ మొదటి భాగం నందు ఇశ్రాయేలీయులు తమ శత్రు సేనలను పూర్తిగా లోపరచుకొనలేక పోవుట వారి విఫలతకు కారణమైనది.



“మీరు చింతలేనివారై యుండవలెను”. కొరి 7:32.

**బెజెకు : (బెజెకు)** యెహోషువ చనిపోయిన పిమ్మట ఇశ్రాయేలీయులు పట్టుకొనిన ఒక పట్టణము (న్యా 1:5).

ఎ) మన దేశస్తులకు ఇనుగు రథములున్నందున వారిని వెల్లగొట్ట లేకపోయిరి.

బి) యెబూసీయులను బెన్యామీ నీయుల వెల్లగొట్టలేదు (1:21).

సి) బెత్లేహేమును

డి) దోరు నివాసులను

ఇ) ఇబ్లెమామును

ఎఫ్) మొగిదోనివాసులను

= మనష్షీయులు వీరిని వీరి పల్లెలను స్వాధీనము చేసుకోలేదు వీరిని వారి పల్లెలలో నుంచి వెడల గొట్టలేక పోయిరి. (1:27).

ఇచ్చట కనానీయుల పట్టుదల మాత్రమే నెరవేరినది ఇశ్రాయేలీయుల ఆలోచన నెరవేరలేదు అని గమనింపవచ్చును.

జి) కిత్రోను నివాసులును ఇశ్రాయేలీయులతో కల్సి వుండిరి. (1:30).

హెచ్) నహలోలు నివాసులును వీరితో నుండిరి. (1:30).

ఐ) సీదోను నివాసులును వీరితో వుండిరి. (1:31).

కె) అహ్లాబువారు

ఎల్) అక్జీబువారు

యం) హెల్బావారును

ఎన్) అఫెకు వారిని

ఓ) రెహోబువారిని

పి) బేత్షెమెషు బేతనాతువారిని (1:31-36)

క్యూ) అమోరీయులను : ఈ విధముగా ఇశ్రాయేలీయుల ఆయా గోత్రములలో కొందరు అన్యులు నివాసముండుట చూచుచున్నాము.

ఈ విధముగా ఇశ్రాయేలీయులు తమ తమ గోత్రములందు ఆయా అన్యజనులైన ప్రజల నుండి నిచ్చి నందున వీరు తమ ముందున్న భవిష్యత్తు జీవితం నందు స్వాతంత్ర్య దేశము నందు కొంత వరకు విఫలలుగుచున్నట్లు ముందుగా చూడవచ్చును.

ప్రభువునందు రెవ. కె. సమూయేలు,
M.A., B.D.
లెక్చరర్, గెత్సేమనే బైబిల్ కళాశాల,
కరుణాపురం.

# గెత్సేమనే దైవ జ్ఞాన కళాశాల

## B.Th. కోర్సు

**అర్హతలు : 10వ తరగతి చదివి ఉండాలి.**

## దరఖాస్తులు కోరబడుచున్నవి.

## మే 2011 జవాబులు

1) యేసు ప్రభువు
2) కన్నీళ్లతో
3) కన్నీళ్లను చూసినప్పుడు
4) హృదయమును
5) దివారాత్రము
6) దేవుని మాట త్రోసివేసినప్పుడు
7)
8) యిర్మియా
9) కన్నీళ్ల ఊటగా
10) యోబు

## “సొసైటీ ఆఫ్ క్రైస్ట్

రి.నెం. 267/2002/Wgl.

1) క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరము
2) గెత్సేమనే ప్రార్థన మందిరము
3) గెత్సేమనే (వేదాంత) థియాలాజికల్ కాలేజ్
4) క్రీస్తు జ్యోతి సువార్త పరిచర్య
5) గెత్సేమనే గ్రామీణ సంఘ పరిచర్య
6) యేసు ప్రేమించుచున్నాడు మాస పత్రిక
7) క్యాసెట్ పరిచర్య
8) టి.వి. పరిచర్య క్రీస్తు కిరణాలు శుభవార్త టి.వి. ప్రతి ఆదివారం మధ్యా 3.30 నుండి 4.00 వరకు.
9) క్రీస్తు జ్యోతి ప్రార్థన పరిచర్య.

రెవ. డా॥ పాల్సన్‌రాజ్ .సంగాల
*Secretary*



“విగ్రహారాధనకు దూరముగా పారిపోండి”. I కొరి 10:14.



**నా పేరు :** నా పేరు పసుల కవిత, వయస్సు: 25 సం॥రాలు దేవుని నమ్ముకొని 5 సం॥రాలు అవుతుంది. నేను గత నెల రోజుల నుండి అధిక రక్తస్రావం చేత బాధపడ్డాను. ఎన్ని హాస్పిటల్స్ తిరిగినా ప్రయోజనం లేకపోయింది. చాలా బాధపడేదానిని, శాంతి, సమాధానం లేక కన్నీరు కార్చేదానిని. నా సమస్యను ఎవరికైనా చెప్పాలి అని అనుకున్నా సిగ్గుపడేదానిని. నేను కరుణాపురంలో పాలయ్య గారి ప్రార్థన సహవాసంలో పాల్గొనేదానిని. నా సమస్యను పాలయ్య గార్కి చెప్పి ప్రార్థన చేపించుకునేదానిని, ఒక రోజు చాలా విసిగిపోయి బాధతో కరుణాపురం వచ్చి ప్రార్థనలో పాల్గొన్నాను. పాలయ్య గారు (మార్కు 5:25) "పండ్రెండేండ్ల నుండి రక్తస్రావ రోగము కలిగిన స్త్రీ ఉంది. ఆమె అనేక వైద్యుల చేత ఎన్నో తిప్పలుపడి. తనకు కలిగినదంతయు ఖర్చు చేసుకున్నా ప్రయోజనం లేక మరింత బాధపడెను. ఆమె యేసు ప్రభువు గురించి తెలుసుకొని ఆయన వస్త్రము మాత్రము ముట్టిన చాలు బాగుపడుదును అనే విశ్వాసంతో ఆయన వస్త్రము ముట్టుకోగానే స్వస్థత పొందుకున్నది" అనే వాక్యం చెప్పారు. ఆ వాక్యం నా హృదయాన్ని తాకింది. ఆ వాక్యం ద్వారా ఎంతగానో నేను ఆదరణ పొందుకున్నాను. ఆ రక్తస్రావ స్త్రీని ముట్టిన దేవుడు నన్ను కూడ ముట్టుతాడు అనే విశ్వాసంతో నా అనారోగ్యత గురించి ప్రార్థించినప్పుడు పాలయ్య గారు వచ్చి నన్ను ముట్టుకున్నట్లు కలపడింది. ఉదయం ననే నా రక్త స్రావం నుండి విడుదల పొందుకొన్నాను. ఏ డాక్టర్ వలన నయంగాని వ్యాధిని బాగుచేసాడు దేవుడు తన శక్తి ద్వారా జరిగించాడు. దేవుడు చేసిన గొప్ప కార్యమునకు కోట్లాది స్తోత్రాలు. అలాగే మా కోసం ప్రార్థిస్తున్న ప్రవక్తలు, పాలయ్య మరియు ప్రకాశయ్య గార్లకి నా హృదయ పూర్వక వందనాలు.

**పసుల కవిత,** రాపర్తి, పరకాల, వరంగల్.



**నా పేరు :** ఉడుత సురేష్, వయస్సు: 35 సం॥రాలు దేవుని నమ్ముకొని 3 నెలలు, కులం:గొల్ల, మా ఇంట్లో నీటి సమస్యతో చాలా బాధపడ్డాము. ఆ సమస్యనుండి విడిపించబడాలి అని చాలా బాధపడ్డాము. నేను కరుణాపురంలో పాలయ్య మరియు ప్రకాశయ్య గార్ల ప్రార్థన సహవాసంలో పాల్గొనేవాడు. పాలయ్య గారు వచ్చే ప్రజలు నీటి సౌకర్యం లేక బాధపడుతున్నారు. వారి సమస్యనుండి విడిపించబడాలి అని మనస్సులో తలంచుకొని బోర్ వేయాలి అని అనుకున్నప్పుడు ఎంత వేసిన బోర్ పడలేదు. అని చాలా బాధపడి దేవుని పై విశ్వాసం ఉంచి దేవుని సన్నిధానంలో కన్నీటితో ప్రార్థించినప్పుడు బండ నుండి దేవుడు నీటిని ఇచ్చాడు అని చెప్పినప్పుడు ఆ మాటలు విని నేను చాలా ఆదరణ పొందుకున్నాను. నేను కూడ దేవుని యందు విశ్వాసం ఉంచి కన్నీటితో ప్రార్థించినప్పుడు దేవుని బోర్ విషయంలో సహాయం చేసాడు. చక్కటి నీటిని అనుగ్రహించాడు. 150 ఫీట్లకి నీళ్ళు పడినవి. దేవుడు చేసిన కార్యమును దేవుని సన్నిధానంలో సాక్ష్యం చెప్పాలి అనుకున్నాను. పాలయ్య మరియు ప్రకాశయ్య గార్ల ఆధ్వర్యంలో నా సాక్ష్యం పంచుకున్నాను. దేవుడు మా జీవితంలో చేసిన గొప్ప కార్యమునకై కోట్లాది స్తోత్రాలు. అలాగే మా కోసం ప్రార్థిస్తున్న ప్రవక్తలు, అభిషేక్తులు పాలయ్య మరియు ప్రకాశయ్య గార్లకు నా హృదయ పూర్వక వందనాలు.

**ఉడుత సురేష్,** మేకలగుట్ట, రఘునాథ్‌పల్లి, వరంగల్.

---

**నా పేరు :** నా పేరు రూతు పాల్ నా భర్త : రఫీక్ అహ్మద్ మాది హన్మకొండ చౌరస్తా, వరంగల్ మేము దేవున్ని నమ్ముకొని 8 సం॥రాలు. మా మూడవ కొడుకు అమర్ ఖమ్మంలో ఎం.బి.ఎ. చదువుతున్నాడు. మా బాబు అమర్‌కు వేలి ఉంగరం కోసుకున్నది. చేతి వేలు పూర్తిగా తెగి, కొంచెం తనమీద వుంది, రక్తం బాగా పోయింది. హాస్పిటల్‌కు తీసుకెళ్లితే వేలు మొత్తం తీసెయ్యాలని డాక్టర్స్ అన్నారు. కాని అద్భుత రీతిగా దేవుడు నా కుమారుని వేలును బాగుచేశాడు. పూర్తిగా స్వస్థపరచాడు. అలాగే చేతి వేలుకున్న ఉంగరం కూడా పోకుండా దేవుడు మాకు ఎంతో మేలు చేశాడు. అలాగే అసలు యేసు ప్రభువును నమ్ముకొనక ఏ రోజు కూడా కరుణాపురం రమ్మంటే రాలేదు కానీ అయ్య వాళ్లు ప్రార్థన చేసినప్పుడు ఎన్నడు రాని వాడు కరుణాపురం వచ్చాడు. మా జీవితంలో అద్భుత కార్యం చేసిన దేవునికి స్తోత్రాలు, మా కోసం ప్రార్థించి, నా కొడుకును కరుణాపురం నడిపించిన పాలయ్య, ప్రకాశయ్యలకు నా యొక్క హృదయ పూర్వక వందనాలు.



**రూతుపాల్,** హన్మకొండ, వరంగల్.

**2 సంవత్సరాలు మెడ నరాల నొప్పి నుండి స్వస్థత :** నా పేరు పావురము ఉపేంద్ర భర్త : బాబు, నాకు రెండు సంవత్సరాల నుండి మెడనరాల నొప్పులు ఉన్నాయి. చాలా హాస్పిటల్స్‌కి వెళ్ళాను. నాలుగు, ఐదు వేల మందులు కూడా వాడాను. అయిన తగ్గలేదు. మళ్లీ హాస్పిటల్‌కి వెళ్తే మెడ పట్టి వేసుకోవాలి అన్నారు. మెడ పట్టి కూడా సంవత్సరం నర నుండి వాడుతున్నాను. అయిన కాని ఆగడం లేదు. ఆ పట్టి పెట్టుకున్న కొద్ది సేపు ఉపశమనం ఉంటుంది. మళ్లీ అదే విధంగా నొప్పిగా ఉంటుంది. కొన్ని సార్లు నిద్ర పట్టడం లేదు. అంత విపరీతంగా నొప్పి ఉండేవి అందరు మెడల నరాలు బలహీనమై ఉంటాయి. ఇంకా ఆ నొప్పులు జీవితకాలం ఉంటాయి అన్నారు. ఈ విధంగా రెండు సంవత్సరాల నుండి మెడ నొప్పులతో బాధపడుతున్నాను. ప్రతిసారి కరుణాపురం వచ్చినప్పుడు ప్రార్థన చేసుకునేదాన్ని కాని దేవుడు ఎప్పుడు నన్ను పేరుపెట్టి పిలువలేదు, ఈ రోజు ప్రార్థనలో దేవా ఈ నూతన సంవత్సరంలో నన్ను బాగుచేయండి. నువ్వు నా యెడల ఆలస్యం చేస్తున్నావు. కాని నాకు అన్యాయం చేయవు కన్నీళ్లతో ప్రార్థన చేసుకుంటున్నాను అప్పుడు పాలయ్య మీకు అనారోగ్యం ఉన్న దగ్గర మీ కుడి చేయి పెట్టుకోండి అని చెప్పాడు అప్పుడు నేను నా కుడి చేయి నా మెడ మీద పెట్టుకొని నా హస్తం నీ మీది ఉంచి నన్ను బాగు చేయండి అని ప్రార్థన చేసుకుంటున్న సమయంలో దేవుడు అయ్యలో ఉండి నా పేరు పిలిచి బిడ్డ నీ బలహీనతను నేను నా గాయపడిన హస్తంతో తీసివేస్తున్నానను అని పిలిచాడు. అప్పుడు దేవుని యొక్క హస్తం నా మీదికి వచ్చినట్టు కనిపించింది. దేవుడు ఈ నూతన సంవత్సరంలో జరిగించిన స్వస్థత కార్యమునకై దేవునికి కోట్లాది స్తుతులు స్తోత్రాలు, పాలయ్య, ప్రకాశయ్యలకు హృదయ పూర్వక వందనాలు. **ఎస్. ఉపేంద్ర,** **గ్రా॥ ఎనుమాముల, మం॥ దేశాయిపేట, జి॥ వరంగల్.**



---

**నా పేరు :** నా పేరు కర్ణమ్మ, నా భర్త : కరుణాకర్ మేము దేవున్ని నమ్ముకొని 7 సం॥రాలు అవుతుంది మాది శివనగర్. మేము దేవున్ని నమ్ముకొన్నప్పట్నుంచీ మా జీవితంలో ఎన్నో దీవెనలు వచ్చాయి. మేము ఎంతో ఆనందంగా వున్నాము. కానీ మా కుటుంబ సమస్యల వల్ల ఆర్థిక ఇబ్బందుల వల్ల, మా కూతురు పెళ్లి చేయలేమోనని చాలా బాధపడ్డాము. అలాగే, మా తమ్ముడికి కూడా పిచ్చి తగ్గదేమోనని చాలా బాధపడ్డాము. కానీ, అనుకొనని రీతిగా దేవుడు మా కుమార్తె పెళ్లి చేశాడు. డబ్బులు ఇవ్వమన్న వారితోనే దేవుడు డబ్బు యిప్పించాడు. అలాగే మా తమ్ముడు, సమ్మయ్యను కూడా దేవుడు పిచ్చి నుండి విడిపించి తనకు పునర్జన్మను ఇచ్చాడు. మా జీవితంలో ఇంతటి గొప్ప, ఊహించలేని కార్యాలు చేసిన దేవునికి కోట్లాది స్తోత్రాలు. అలాగే మా కోసం, మా కూతురు పెళ్లి కోసం ఎంతగానో ప్రార్థించినట్టి పాలయ్య, ప్రకాశయ్యలకు నా యొక్క హృదయ పూర్వక వందనాలు.



**కర్ణమ్మ, శివనగర్, వరంగల్.**

**శాంతి, సమాధానము దయచేసిన దేవుడు :** నా పేరు పంకురు శారమ్మ, భర్త: అబ్రాహాము గ్రా॥ నార్లపురం, మం॥ తాడువాయి, జి॥ వరంగల్. వయస్సు: 38 సం॥రాలు. దేవున్ని నమ్ముకొని 6 సం॥రాలు. ఇప్పుడు నేను కుటుంబ సమస్యలతో శాంతి సమాధానము లేక వున్నాను. అశాంతి కన్నీటితో, బాధతో వేదనతో వున్న నేను ఇక్కడికి వచ్చి ప్రార్థనలో వున్నాను. పాలయ్య ప్రకాశయ్యలు వాక్యం చెప్పినప్పుడు నేను ఎంతో ఓదార్పు పొందాను, విశ్వాసంతో ప్రార్థన చేసుకున్నాను. రెవ. డా॥ పాలయ్య గారు నా పేరు పెట్టి పిలిచారు. నాకు శాంతి సమాధానం వచ్చింది. దేవుడు చేసిన గొప్ప కార్యంను బట్టి దేవునికి కోట్లాది వందనాలు రెవ. డా॥ పాలయ్య గార్కి మరియు రెవ. డా॥ ప్రకాశయ్యలకు నా యొక్క వందనాలు.



**పి. శారమ్మ, వరంగల్.**



**"దేవుడు సమాధానమునకే కర్త గాని అల్లరికి కర్త కాదు". I కొరి 14:33.**



**నాపేరు:** నా పేరు మాసాని కల్పన, మా నాన్న : ఏలియా, మేము దేవున్ని నమ్ముకొని 5 సం॥రాలు అవుతుంది. నా చదువులో నేను ఉత్తీర్ణత పొందలేకపోతున్నాను. చాలా రోజులుగా నాకు జ్ఞానం దేవుడివ్వాలని ప్రార్థిస్తున్నాను. అలాగే 2వ తేది జనవరి నెలలో నూతన సంవత్సరంలో కరుణాపురంలోని క్రీస్తుజ్యోతి మందిరానికి వచ్చాను. ఆ రోజు పాలయ్య గారు చెప్పిన ప్రసంగం ద్వారా నేను ఎంతో తృప్తి పొందాను. "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనివ్వక సద్వినియోగ పరచుకొనుడి". (ఎఫెసీ 5:15) వాక్యం ద్వారా దేవుడు నాతో మాట్లాడి నన్ను ఆనంద పరిచాడు, ఆ రోజే నేను దేవునికి ప్రతిరోజు ప్రార్థన చేస్తానని మాట ఇచ్చాను. అలాగే ప్రార్థిస్తున్న సమయంలో పాలయ్య గారిలో నుండి దేవుని ఆదరణ పొందుకున్నాను దేవుడు నా పేరు పెట్టి పిలిచాడు. అలాగే ఇంతకు ముందు కూడా నాకు వైరల్ ఫీవర్ వచ్చిన సమయంలో కూడా హాస్పిటల్‌కి వెళ్లకుండా ప్రార్థన నూనె రాసి, విశ్వాసంతో ప్రార్థించినప్పుడు దేవుడు నీ విశ్వాసమే నిన్ను స్వస్థపరచును" అను వాక్యం ద్వారా నాతో మాట్లాడి నన్ను బాగు చేసెను. దేవునికి స్తోత్రాలు, నా కోసం ప్రార్థించినట్టి పాలయ్య, ప్రకాశయ్యలకు నా యొక్క హృదయ పూర్వక వందనాలు.

**మాసాని కల్పన, యం. ఏలియా, కంబాలపెల్లి, మహబూబాబాద్, వరంగల్.**



**విరోచనాల నుండి విడుదల దయచేసిన దేవుడు :** మొరుకుప్పల యాదమ్మ, భర్త: ఎల్లయ్య, వరంగల్. వయస్సు: 35 సం॥రాలు కులం : వడ్డెర దేవున్ని నమ్ముకొని 8 సం॥రాలు నాకు గత 15 రోజుల క్రితం విపరీతమైన వాంతులు విరోచనాలతో నేను బాధపడుతున్నాను అప్పుడు హాస్పిటల్‌కు వెళ్లినా గాని ఏమి ప్రయోజనం లేదు అసలు తగ్గలేదు. నడువలేని స్థితి కూర్చోలేని స్థితి దాదాపు ఖర్చు 10,000 అయింది 12 రోజులు హాస్పిటల్‌లో వున్నాను గాని తగ్గలేదు ప్రార్థన నూనె పెట్టుకొని బాగయితే కరుణాపురంలో సాక్ష్యం చెప్పుతా అని అనుకున్నాను. కొంచెం తగ్గింది ఈ రోజు ఇక్కడికి వచ్చిన తర్వాత దేవుడు ఆత్మచేత నింపాడు రెవ. డా॥ ప్రకాశయ్య, గారు ప్రార్థింస్తుండగా నేను సంపూర్ణంగా స్వస్థత పొందాను దేవుడు చేసిన గొప్ప కార్యమును బట్టి దేవునికి స్తోత్రాలు ప్రార్థించిన పాలయ్యకు ప్రకాశయ్యలకు నా యొక్క వనందాలు.

**యాదమ్మ, డి.ఎల్. కాలనీ, హన్మకొండ, వరంగల్.**

---



**సంతానం అనుగ్రహించిన దేవుడు:** నా పేరు అజిమీర రేఖ, భర్త: పరశురాం కులం: లంబాడి వయస్సు: 26 సం॥రాలు దేవున్ని నమ్ముకొని 1 సం॥రం సంతానం లేక 8 సం॥రాల నుండి నేను బాధపడుతున్నాను. ఎన్ని హాస్పిటల్స్‌కు వెళ్లినా ఏమి ప్రయోజనం లేదు ఇక ఏమి చేయాలో తెలియని స్థితిలో బాధతో సమాధనం లేక అశాంతి ఉన్న మాకు గర్భఫలం యెహోవా ఇచ్చు బహుమానం అని వాక్యం సెలవిస్తుంది. మేము కరుణాపురంకు వచ్చి రెవ. డా॥ పాలయ్య, ప్రకాశయ్యలతో ప్రార్థన చేయించుకున్నప్పుడు దేవుడు నా జీవితంలో గొప్ప కార్యం జరిగించాడు నాకు గర్భ ఫలము ఇచ్చాడు దేవునికి వందనాలు నా కోసం ప్రార్థించిన అయ్యలకు నా హృదయ పూర్వక వందనాలు.

**రేఖ, ఫాతిమానగర్, హన్మకొండ, వరంగల్.**

**అయ్యల ప్రార్థన వలన మరణం నుండి తప్పింపబడుట :** నా పేరు రామగిరి కనకమ్మ, భర్త: కొమురయ్య, నా కొడుకు పేరు రాజు, వయస్సు : 20 సం॥రాలు, నా కొడుకుకు బాగా జ్వరం వచ్చింది. ఆ జ్వరంలోనే పచ్చలు అయ్యాయి, అది తెలియక మేము మామూలు జ్వరం అనుకొని, జ్వరానికే మందులు వాడాము. ఈ విధంగా మందులు వాడినా గాని బాబుకు జ్వరం తగ్గడం లేదు. ఇంకా బలహీనంగా అయ్యాడు. మూత్రంలో రక్తం రావడం మొదలయింది, అప్పుడు వరంగల్ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్తే డాక్టర్లు పరీక్షలు చేసి ఈ బాబుకు పచ్చలు అయ్యాయి. ఇన్ని రోజులు ఎట్లా చూసుకుంటున్నారు అని కోపడ్డారు. హాస్పిటల్‌లో 15 రోజులు గ్లూకోజ్‌లు ఎక్కిస్తూనే ఉన్నారు, పదిహేను రోజులు అన్నం తినలేదు. డాక్టర్లు గ్లూకోజ్‌లు పెడుతున్నారు కాని ఏమి చెప్పడం లేదు, చివరికి నాలుగు రోజులు అసలు కండ్లు తెరవలేదు. డాక్టర్లు అయ్యా మేము ఏమి చెప్పలేము మా ప్రయత్నాలన్నీ మేము చేస్తున్నాము అని చెప్పారు. మా ముందే 20 ఏండ్ల కొడుకు అలా చనిపోయిన శవంలా పడి ఉంటే చూసి తట్టుకోలేకపోయాము. నాలుగు రోజులు అసలు కండ్లు తెరువలేదు. ఏమి లేవు. డాక్టర్స్ డబ్బులు అన్ని ఖర్చు అయిన తరువాత మేము ఏమి చేయలేము. అన్నారు. అప్పుడు దేవున్ని జ్ఞాపకం చేసుకొని ఎంతగానో కన్నీళ్లు కార్చాము. అయినా కాని మాకు ఆదరణ దొరకలేదు. అప్పుడు మేము దైవజనులు ప్రవక్తలు ప్రార్థన చేస్తే ఈ కార్యం జరుగుతుంది. అని కరుణాపురం ఫోన్ చేసాము. అయ్య ఫోన్‌లో చనిపోయిన లాజరును తిరిగి లేపిన దేవా ఈ యౌవనస్థున్ని మరణం నుండి విడిపించుమని ప్రార్థించాడు. దేవుడు అయ్య చేసిన ప్రార్థనను విని నా కుమారున్ని బాగుచేసాడు. అప్పటి వరకు డాక్టర్లు బ్రదుకడు. తీసుకొని వెళ్లమన్నారు. కాని అయ్య ప్రార్థన చేసినప్పటి నుండి మూత్రంలో రక్తం పడడం ఆగిపోయింది. బాబుకు స్పృహ వచ్చింది. డాక్టర్లకు చెబితే డాక్టర్లు చూసి బాబు పరిస్థితి కొంచెం బాగానే ఉంది. ఇన్ని రోజులు గ్లూకోజ్‌లు పెట్టినాకాని ప్రయోజనం లేకపోయింది. కాని మీరు నమ్ముకొన్న ఆ దేవుడే మీ కుమారున్ని బ్రతికించాడు అన్నారు. దేవుని దయవలన అయ్యల ప్రార్థన వలన నా కుమారుడు ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడు. దేవుడు నా కుమారున్ని మరణం నుండి రక్షించి నందుకు దేవునికి కోట్లాది స్తోత్రాలు పాలయ్య, ప్రకాశయ్యలకు హృదయ పూర్వక వందనాలు.



**రామగిరి కనకమ్మ,** సంద్రుగొండ, నెక్కొండ, వరంగల్.

**నా పేరు :** నా పేరు బి. సుగుణ వయస్సు : 35 సం॥రాల భర్త : బాబురావు 4 నెలలు దేవున్ని నమ్ముకొని. నేను శరీర బలహీనతల చేత చాలా బాధపడేదానిని. ఎన్ని హాస్పిటల్స్ తిరిగినా ప్రయోజనం లేపోయింది. డాక్టర్స్ టెస్ట్ చేసి నీకు బ్లెడ్ ఎక్కించాలి అని చెప్పారు. రెండు బ్లెడ్ బాటిల్స్ ఎక్కించినా కాని నేను నా అనారోగ్యంతో నుండి స్వస్థత పొందలేకపోయాను. డాక్టర్స్ టెస్ట్ చేసి ఎన్ని బ్లెడ్ బాటల్స్ ఎక్కించినా బ్రతకడం చాలా కష్టం అని చెప్పారు. ఎన్ని మందులు వాడినా స్వస్థత జరుగలేదు. లక్ష రూ॥లు ఖర్చు అయినవి. అయినా కాని స్వస్థత జరుగలేదు. ఎప్పుడు నా అనారోగ్యత గురించి బాధపడేదానిని, శాంతి, సమాధానం లేక కన్నీరు కార్చేదానిని ఆ బాధతో చనిపోతానేమో అని ఎప్పుడూ భయపడతూ ఉండేదానిని. నా బాధను చూసి మా బంధువు నన్ను కరుణాపురం తీసుకొని వచ్చి నా సమస్య గురించి పాలయ్య గారికి చెప్పారు. అలాగే కరుణాపురంలో దేవుడు చేసే అద్భుతాలు చూసి నేను చాలా ఆశ్చర్య పోయాను. 2-01-10 రోజున కరుణాపురం ప్రార్థనలో పాల్గొన్నాను. పాలయ్య గారు దేవుని యొక్క వాక్యమును బోధిస్తున్న సమయంలో నేను నా అనారోగ్యత గురించి ప్రార్థించాను. (2 సమూయేలు 11:1) దావీదు తన జీవితంలో చేసిన పాపముకై బహుగా పశ్చాత్తాపపడి ప్రార్థించాడు. దేవుడు దావీదు కన్నీటి ప్రార్థన విని తన పాపములను క్షమించాడు. అని చెప్పిన ఆ వాక్యం నన్ను ఎంతగానో ఆదరించింది. పాపములను, క్షమించి, రోగములను, స్వస్థపరచి, బాధను తీర్చే దేవుడు నా ప్రార్థన ఆలకించడా అని దేవుని పై విశ్వాసం ఉంచి నా అనారోగ్యత గురించి దేవుని సన్నిధానంలో పాలయ్యగారు “మౌనంగా కూర్చొని ప్రార్థించినప్పుడు” నేను కూడా ప్రార్థించాను. వెంటనే దేవుని బలమైన శక్తి నాలో ప్రవేశించింది. నాలో ఉన్న ప్రతి బలహీనతల నుండి నేను విడుదల పొందుకున్నాను అలాగే నాలో ఉన్న భయం నుండి కూడా విడుదల పొందుకున్నాను. నన్ను మరణం నుండి తప్పించి తన జీవాన్ని ఇచ్చిన నా దేవునికి కోట్లాది స్తోత్రాలు. అలాగే మా కోసం దివారాత్రులు కన్నీరు కార్చి ప్రార్థిస్తున్న ప్రవక్తలు దైవసేవకులు పాలయ్య గార్కి మరియు ప్రకాశయ్య గార్కి నా హృదయ పూర్వక వందనాలు. **బి. సుగుణ,** హన్మకొండ, వరంగల్.





“నీతి ప్రవర్తనగలవారై మేల్కొని, పాపము చేయకుడి”. I కొరి. 15:34.








# ప్రార్థన

ఆదరణకర్త అయిన పరలోకపు తండ్రి నీ ఘనమైన నామమునకు
కోట్లాది స్తుతి స్తోత్రములు చెల్లించుచున్నాము. ప్రభువా మాకు
ఈ లోకంలో కావలసిన వాటిని నీ ఐశ్వర్యము చొప్పున మా
ప్రతి అవసరమును తీర్చుచున్నావు. గడిచిన కాలమంతయు
పోషించుచూ నడిపించినావు. దేవా ఈ సంవత్సరములో కూడా
తగిన సమయంలో మాకు వర్షములు దయచేయుము, వాటి ద్వారా
మా దేశప్రజలకు సుఖ సౌఖ్యములు అనుగ్రహించుము. తొలకరి వర్షమును
కడవరి వర్షమును దాని దాని కాలమున కురిపించువాడువు నీవే గదా
ఈ వర్షాల ద్వారా విస్తారమైన పంట పండుటకును అనేకులకు
జీవనోపాధికులుగుటకును దాని ద్వారా నీవు మమ్ములను ప్రేమించుచున్నా
వనియు, గ్రహించి తెలుసుకొని నీ నామములో భయభక్తులు కలిగి
చెడుతనము నుండి విడుదల పొంది. నీకు భయపడుచూ నీ
దైవదాసులకు భయపడుచూ నీ ఆజ్ఞలను గైనుటకు యందు
శ్రద్ధ గలిగినవారమై నీ సొత్తయిన ప్రజలముగా ప్రతిదినం
నీవు మా యెడల వెల్లడిపరచుచున్న ప్రేమను తల పోసుకొనుచూ
మాకు ఫలవంతమైన ఋతువులను దయచేస్తున్న దేవుడవు నీవేయని,
ఉదకబిందువులను పై నుండి కురింపిచును, మంచుతో కూడిన వర్షమును మాకు
అనుగ్రహించుమని, సృష్టికర్తవు మాకు సమస్త పోషణకు
తండ్రియైన క్రీస్తుయేసు నామములో ప్రార్థిస్తున్నాము తండ్రి
ఆమేన్








*Printed Matter*

**Book Post**

From :

**Gethesemane Prayer**
Yesu Nilayam, Karunapuram,
Peddapendyala, Warangal - 506 151,
Ph :08711 - 223115, 92470 09336
email : paulsonraj@yahoo.com